# Communist Party of India (Marxist)

## Greater Hyderabad Central City Committee

1-7-144, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-500 020, Ph.27609083

E.mail:cpmhydcommittee@gmail.com

Secretary : **M.Srinivas** 9490098661


తేది :22-08-2022

**గౌరవనీయులైన ప్రిన్సిపల్ సెక్రెటరీ గారికి,**
విద్యాశాఖ, తెలంగాణ ప్రభుత్వము.

**ఆర్యా,**

**విషయం : జవహర్ బాలభవన్‌లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ జరపాలి, ఇన్‌ఛార్జి డైరెక్టర్ స్థానంలో శాశ్వత డైరెక్టర్‌ను నియమించాలి ...**

-o-

జవహర్ బాలభవన్‌లో అనేక అవినీతి, అక్రమాలు జరుగుతున్నట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. బాల బాలికలకు వివిధ కళల్లో శిక్షణ ఇవ్వాల్సిన బాల భవన్ కేంద్రాలు ఏమాత్రం శ్రద్ధపెట్టడం లేదు. పార్ట్ టైమ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ఆశచూపి భారీ మొత్తంలో వసూలు చేశారు. ఒక్కొక్కరి నుండి రెండు లక్షల చొప్పున అనేక మంది నుండి వసూలు చేశారు. తమ సొంత శాఖ నుండి డిప్యూటేషన్లకు అవకాశం కల్పించని అధికారులు ఇతర శాఖల వారికి డిప్యుటేషన్ కల్పిస్తూ భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారు. బాలభవన్ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఫేక్ సర్టిఫికెట్‌తో ప్రమోషన్, ఇతర లబ్ధికోసం ప్రయత్నించి దొరికి పోయిన ఓ ప్రబుద్ధుడ్ని సర్వీస్ నుండి డిస్మిస్ చేయాలని నిర్ణయించినప్పటికీ నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఉన్నతాధికారుల అవినీతికి కేంద్రంగా పనిచేస్తున్న వ్యక్తి కాబట్టి ఏ చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తున్నది.

బాలభవన్‌లకు ఆదివారం వర్కింగ్ డే గా ఉండేది. స్కూల్స్‌కు హాలిడే కావడం వల్ల పిల్లలు రావడానికి అనుకూలంగా ఉండేది. ఇటీవల శుక్రవారం వర్కింగ్ డే గా మార్చి ఆదివారం హాలిడే గా మార్చారు. దీనివల్ల స్కూల్ పిల్లలు రావడం కష్టంగా మారింది. ఇలా ఎందుకు మార్చారో తెలియడం లేదు. పరిశీలించాలని కోరుతున్నాము.

బాల భవన్‌కు శాశ్విత డైరెక్టర్‌ను నియమించకుండా ఇన్‌ఛార్జిల పాలనలో కొనసాగుతూ అవినీతిమయంగా మారింది. మోడల్ స్కూల్స్‌లో కూడా భారీగా అవినీతి జరిగిందని విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. ఈ రెండు ఒకే అధికారి పాలనలో ఉన్నాయి. జవహర్ బాలభవన్‌కు తక్షణమే శాశ్విత డైరెక్టర్‌ను నియమించాలని జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ జరపాలని కోరుతున్నాము.

ధన్యవాదములతో,

**(ఎం.శ్రీనివాస్)**
కార్యదర్శి